'హ్యాట్రిక్' పక్కా

ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతమంతా 'హస్త'వ్యస్తమే. కానీ, తెలంగాణ సిద్ధించిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజల బతుకుచిత్రం మారింది. ఉద్యమ నేత కేసీఆర్ పగ్గాలు చేపట్టింది మొదలు ప్రగతి రథచక్రాలు పరుగులు పెడుతున్నాయి. సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరువయ్యాయి. సాగునీటికి ప్రాధాన్యం ఇవ్వడంతో దుర్భర పరిస్థితులు దూరమయ్యాయి. సంక్షేమ పథకాల అమలుతో పేదల కష్టాలు తొలగిపోయాయి. సమైక్య పాలన నుంచి విముక్తి లభించినాక స్వరాష్ట్ర ఆకాంక్షలను తెలంగాణ సమాజం ఆస్వాదిస్తున్నదనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

నవంబర్ 30న జరుగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయభేరి మోగించడం ఖాయమని ఇప్పటికే పలు సర్వేలు జోస్యం చెప్తున్నాయి. విపక్షాలకు చెందిన అగ్రనేతలు కూడా ఈసారి మళ్లీ కేసీఆర్ సర్కారే అని బహిరంగంగానే అంగీకరిస్తున్నారు. దక్షిణాదిలో నిరంతరాయంగా సుదీర్ఘకాలం సీఎంగా కొనసాగిన చరిత్ర తమిళనాడు అగ్రనేత కామరాజ్ నాడార్ పేరిట ఉన్నది. 1954 ఏప్రిల్ 13 నుంచి, 1963, అక్టోబర్ 2 దాకా తొమ్మిదేండ్ల 5 నెలల పాటు ఆయన మద్రాస్ రాష్ట్ర సీఎంగా ఉన్నారు. అయితే ఇక యావత్ దక్షిణాదిలో ఏకబిగిన సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా కేసీఆర్ రికార్డు సృష్టించనున్నారు.

కేంద్రంలో బీజేపీ పాలన, రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ప్రజలకు తెలిసిందే. అందుకే మరోసారి కేసీఆర్ ప్రభుత్వమే రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కేసీఆర్ పదేండ్ల పాలన అనేక సంక్షేమ పథకాలతో తమ జీవన విధానంలో మార్పుకు కారణమైందని ప్రజల నమ్మకం. అలాంటి కేసీఆర్‌ను కాదని కాంగ్రెస్, బీజేపీలకు అవకాశం ఇస్తే గోసపడతామనే భయం జనాన్ని వెంటాడుతున్నది. అందుకే ప్రజలు నవంబర్ 30 కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారు. ఎప్పుడెప్పుడు కారు గుర్తుపై ఓటు నొక్కుదామా అని ఉత్సాహంగా ఉన్నారు. నాడు ఉద్యమాన్ని విజయతీరం చేర్చిన నాయకుడిగా, నేడు స్వరాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న పరిపాలనాదక్షుడిగా కేసీఆర్ స్థానం చరిత్రలో పదిలమై ఉన్నది. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో గులాబీ పవనాలు బలంగా వీస్తాయనడంలో అనుమానం లేదు. ఎక్కడ చూసినా కారు స్పీడే, గులాబీ హోరే కనిపిస్తున్నది. కేసీఆర్‌పై ప్రజల నమ్మకానికి ప్రజాభిమానానికి ఈ ఎన్నికలు చిహ్నంగా నిలుస్తాయి. 'ది లీడర్ లెజండరీ'కి తెలంగాణ ప్రజలు ఇచ్చే అపూర్వ కానుక హ్యాట్రిక్ విజయం కానున్నది.

కోలేటి దామోదర్, 98491 44406
(వ్యాసకర్త: రాష్ట్ర పోలీస్‌శాఖ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్)

ప్రగతి ప్రవక్తకు ప్రజాభిషేకం

గోసుల శ్రీనివాస్ యాదవ్
98498 16817

ఈ నెల 15వ తేదీ నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ జైత్రయాత్ర హుస్నాబాద్ నుంచి ప్రారంభం కానున్నది. ఈ తొలివిడత యాత్రలో తెలంగాణ వ్యాప్తంగా అన్నిమూలలూ పర్యటిస్తూ, 40 బహిరంగసభల్లో ప్రసంగిస్తారు. ఆ తర్వాత గజ్వేల్, కామారెడ్డిలలో నామినేషన్ దాఖలు చేస్తారు. నామినేషన్ తర్వాత కామారెడ్డి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. దీంతో తొలి విడత జైత్రయాత్ర పూర్తవుతుంది.

దేశవ్యాప్తంగా ప్రధాని, ముఖ్యమంత్రులు, ఇతర పార్టీల నాయకులు కావచ్చు, ప్రతిపక్ష నేతలు కావచ్చు, వారు చేసే ప్రచారాలకు, కేసీఆర్ యాత్రలకు చాలా తేడా ఉన్నది. కేసీఆర్ ఎక్కడ కూడా సాధ్యం కాని వాగ్దానాలు చేయరు. అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మభ్యపెట్టరు. 'చేసేదే చెప్తాం, చెప్పింది చేస్తాం' అనేది ఆయన విధానం. కేసీఆర్‌కు తెలంగాణ సమాజం పట్ల, రాష్ట్రాభివృద్ధి పట్ల స్పష్టమైన అవగాహన ఉన్నది. ఆయనకంటూ ఒక విజన్ ఉన్నది. కేసీఆర్ భూమి పుత్రుడు. ఈ సమాజం ఆయనను పెంచి పెద్దచేసింది అనే కృతజ్ఞతాభావన ఆయనలో ఉన్నది. అట్టడుగు సమాజాన్ని చూసిన నాయకుడాయన. ఆయనకు ప్రజల కష్టాలు తెలుసు, కన్నీళ్లు తెలుసు, వారి అవసరాలు తెలుసు, ఆకాంక్షలు తెలుసు. పేదల జీవన విధానాలు అధ్యయనం చేస్తూ, విధాన రచనలు చేయడం కోసం ఆయన అహోరాత్రులు తపస్సు చేస్తుంటారు. ఆయన కొన్ని రోజులు తపస్సు చేశారంటే ఆ తపఃఫలం ప్రజలకు అందుతుంది. 2014, 2018 ఎన్నికల్లో చెప్పని అనేక పథకాలను ఆయన అమలుచేయడాన్ని మనం గమనించవచ్చు. వాగ్దానాలు చేస్తేనే ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన ఆయనకుండదు. ఎన్నికల తర్వాత చిత్తశుద్ధితో పాలన సాగిస్తారు. ఈ పాలన వ్యవహారాల్లో భాగంగా సమాజ పరిస్థితులను, ఎప్పటికప్పుడు గమనిస్తుంటారు. ఈ క్రమంలో తన ప్రజలకు ఏం అవసరమో గుర్తించి వాటిని ప్రవేశపెడతారు. వీటిని ప్రకటించడం, ప్రవేశపెట్టడం ఎన్నికలతో సంబంధం లేని పాలనా వ్యవహారం.

పిల్లల కోసం తల్లిదండ్రులు ఏ విధంగా ఆలోచిస్తారో కేసీఆర్ తన సమాజం గురించి అదే విధంగా తపించిపోతుంటారు. హాస్టల్ పిల్లలకు సన్న బియ్యం పెట్టడమైనా, పరిమితి లేకుండా కావలసిన ఆహారం ఇవ్వడమైనా ఇవన్నీ వారిపై ప్రేమతో చేసినవే. గత ప్రభుత్వాలు పిల్లలకు కొలత ప్రకారం ఆహారం ఇచ్చేవి. ఇదెంత దారుణం? అవినీతి వల్ల వారికిచ్చే ఆహారం మరింత తగ్గిపోయేది. పిల్లలకు కడుపు నిండా తిండి పెట్టలేని సిగ్గులేని పాలకులు ప్రజల ముందు తలదించుకోవాలి. గతంలో తాము చేసిన నిర్వాకానికి వీరు పేదలకు ఏమని సమాధానం చెప్తారు? నవజాత శిశువుకు ఏమి కావాలనేది ఒక తల్లికి మాత్రమే తెలిసి ఉంటుంది. ఆ తల్లి హృదయం ఏమిటో కేసీఆర్‌కు మాత్రమే అర్థం అవుతుంది. గర్భిణికి ఏం కావాలనేది ఆమెకే తెలుస్తుంది. అది తెలుసుకొని అండగా నిలుస్తున్నది కేసీఆర్ ప్రభుత్వం. ఆడబిడ్డలు తమ కుటుంబానికి మంచినీళ్లు తాగించడానికి మైళ్లకొద్ది నడవాల్సి వచ్చేది. కన్నపిల్లలు ఫ్లోరోసిస్ బారినపడి వికలాంగులుగా మారిపోతే, కన్నవారికి జీవితమంతా కడుపుకోత కాదా? కలుషిత జలాలు తాగి రోగాల పాలైన పిల్లలను పట్టుకొని దవాఖానల చుట్టూ తిరిగిన తల్లిదండ్రులు అనేకమంది. కేసీఆర్ పట్టుదలగా మిషన్ భగీరథ పూర్తిచేసి ఇంటింటికీ మంచినీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచారు. రైతన్నలు ఎరువులు, విత్తనాలడిగితే లాఠీదెబ్బలు తినిపించిన ఘనత గత పాలకులది. కానీ, కేసీఆర్ రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని పండుగగా మార్చారు. ఈ విధంగా చెప్తూ పోతే కేసీఆర్ ఏం చేశారనేది ఎంతైనా చెప్పవచ్చు. కేసీఆర్ తన యాత్ర పొడుగునా తాను చేసిందే చెప్తారు. కేసీఆర్ ఏం చేశారనేది ప్రజలకు తెలుసు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రం రాకపోయేదని తెలుసు. తెలంగాణ రాష్ట్రంలో ఈ అభివృద్ధి కేసీఆర్ వల్లనే జరిగిందనేది తెలుసు. నీళ్లయినా, కరెంటైనా, సంక్షేమ పథకాలైనా, సమాజ అభివృద్ధి అయినా, వ్యవసాయ అభివృద్ధి అయినా, పారిశ్రామిక ప్రగతి అయినా కేసీఆర్ వల్లనే సాధ్యమనేది ప్రజలకు తెలుసు.

కేసీఆర్ వ్యక్తిత్వం మహోన్నతమైనది. ఆయన ముందు మిగతా పార్టీల నాయకులు అంగుష్ఠ మాత్రులుగా కనిపిస్తారు. కేసీఆర్‌కు నైతిక విలువలపై మక్కువ. కానీ, ఇతర పార్టీల నాయకులకు ఏ విలువలూ లేవు. పార్టీ టికెట్లు అమ్ముకునే బాపతు నాయకులు ప్రజలకు ఏం చేస్తారు? తెల్లారితే ఢిల్లీ పెద్దల పాదాల ముందు మోకరిల్లే నాయకులు తెలంగాణ ప్రజల తరపున మాట్లాడగలరా? కాంగ్రెస్ నాయకులకు పదవుల కోసం తన్నుకోవడమే తెలుసు. కానీ, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడటం రాదు. ఇది ఉద్యమ సమయంలోనే వెల్లడైంది. అందుకే వారిని తెలంగాణ ప్రజలు చెత్త బుట్టలో వేశారు. వారికి తెలంగాణలో భవిష్యత్తు లేదని తేల్చి వేశారు. ఆ విషయం వారికి అర్థమైనట్టు లేదు. లేదా అర్థమైనా తప్పనిసరై నాటకాలు ఆడుతున్నారు. వారికి ఒకరినొకరు ఓడించుకోవడం తప్ప ప్రజలను మెప్పించడం రాదు. ఆ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఏమని చెప్పుకొంటూ తిరుగుతారు? తెలంగాణ ఉద్యమంలో రాజీనామాలు చేయకుండా పదవులు పట్టుకొని వేళ్లాడామని, అందువల్ల తమను ఓడించారని, ఇప్పుడు క్షమించి మళ్లీ అవకాశం ఇవ్వమని అడుగుతారా? కనీసం తప్పు తెలుసుకొని క్షమాపణ కోరే సంస్కారం, ఔన్నత్యం వారికి ఉన్నదా? 70 ఏండ్ల పాలనలో మేం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు, మంచినీళ్లు ఇచ్చిన కేసీఆర్‌ను ఓడించి మమ్ముల్ని గెలిపించండని ప్రచారం చేసుకుంటారా? తెలంగాణ వాటా నీళ్లు మేం సాధించలేకపోయాం, బీడువడ్డ పొలాలకు నీళ్లు ఇవ్వలేకపోయాం, ఇప్పుడు తెలంగాణను దేశానికే ధాన్యాగారంగా మార్చిన కేసీఆర్‌ను ఓడించి మాకు అధికారం ఇప్పించండని ప్రజల్ని అడుగుతారా? రైతులను లాఠీలతో కొట్టించాం కనుక ఓటెయ్యమని అడుగుతారా? గురుకులాలు, వైద్య కళాశాలలు పెట్టిన కేసీఆర్‌ను ఓడించమని అడుగుతారా? కొద్దికాలంలోనే దేశానికి, ప్రపంచానికి తెలంగాణ వైద్యులు సేవలు చేస్తారు కనుక, తెలంగాణ పేరు ప్రఖ్యాతులు పొందుతుంది కనుక కేసీఆర్‌ను గద్దెదింపండని ప్రజలను కోరుతారా? తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం పాదాల చెంత పెడతాం కనుక మాకు ఓటేయండని ప్రజలకు చెప్పుకొంటారా? కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చెప్పుకునేదేముంది? కరెంటు మూడు గంటలే ఇస్తాం, అర్ధరాత్రి, అపరాత్రి లేకుండా రైతులు పాములు కరిచి చావాలని తమ మ్యానిఫెస్టోలో రాసుకుంటారా? కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ బడ్జెట్ అంటే ఏమిటో తెలియదు. ప్రజల సంక్షేమం కోసం ఎంత ఖర్చుపెట్టాలో తెలియదు. 'నా చిన్ని బొజ్జకు శ్రీరామ రక్ష' అంటూ తమ ఆస్తులు పెంచుకోవడం ఒక్కటే కాంగ్రెస్ నాయకులకు తెలుసు. ఆ విషయం ప్రజలకూ తెలుసు. కాంగ్రెస్ నాయకులు ప్రజల చేత తిరస్కృతులు, చరిత్రహీనులు. ఇతర రాష్ట్రాల్లో వారి పాలన చూస్తుంటే, ఇక వారు మారలేరని తెలిసిపోతున్నది. వారికి ప్రజలంటే గిట్టదు, తమ ప్రయోజనాలు తప్ప వేరే ఆలోచన వారికి ఉండదు. అందువల్ల కాంగ్రెస్ నాయకుల ప్రచారమంటే అపహాస్యంగా ఉన్నది.

బీజేపీ నాయకులకు రాష్ట్రంలో స్థానం లేదని, తెలంగాణ ప్రజలు ఇప్పటికే తేల్చేశారు. ఆ విషయం ఆ పార్టీ నాయకులకు కూడా అర్థమైంది. కేసీఆర్‌ను తిట్టడం ద్వారా లబ్ధి పొందాలనే బాపతు మనుషులను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటారు. పైగా దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి పునాది లేదు. ఇక్కడి ప్రజల లౌకిక సంస్కృతి ఆ పార్టీకి సరిపడదు. విద్వేష రాజకీయాల వల్ల ఉత్తరాది ప్రజలు అభివృద్ధి చెందడం లేదు. శాంతియుత పరిస్థితుల వల్ల తెలంగాణ అభివృద్ధి చెందింది. ప్రజలు కలసిమెలసి ఉంటూ ప్రగతిబాటలో నడవాలనేది కేసీఆర్ ఆకాంక్ష. ఇదే సరైన విధానమని ఇప్పటికే రుజువైంది. పెద్ద నోట్లు రద్దుచేయడం, హఠాత్తుగా లాక్‌డౌన్ ప్రకటించడం వల్ల ప్రజలు ఎంత ఇబ్బందిపడ్డారో తెలిసిందే. తన పరిపాలన ద్వారా ప్రజలను మెప్పించడం బీజేపీకి సాధ్యం కాదు.

పార్లమెంటులోనే ప్రధాని మోదీ తెలంగాణను అనేకసార్లు అవమానించారు. ప్రతి రాష్ట్రానికి ఒక జాతీయ ప్రాజెక్టును ఆమోదించాలి. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆ గుర్తింపు రాలేదు. కనీసం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు కూడా ఇవ్వడం లేదు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ అడిగితే మొండిచేయి చూపించారు. 70 ఏండ్ల నుంచి తెలంగాణను పీడించుకొని తిన్న చరిత్ర కాంగ్రెస్‌ది అయితే, తొమ్మిదేండ్లుగా తెలంగాణను అవమానిస్తూ, నిధులు ఇవ్వకుండా ఇక్కట్ల పాలుచేస్తున్న చరిత్ర బీజేపీది. కాంగ్రెస్, బీజేపీల దౌర్భాగ్య పాలన తెలుసు కనుకనే కేసీఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ నెల 15 నుంచి కేసీఆర్ దర్శనం కోసం ప్రజలు తరలివస్తారు. కేసీఆర్ ప్రసంగాలు వింటారు. తమ ఇంటికి, ఊరికి పోయిన తర్వాత కేసీఆర్ మాటలపై చర్చించుకుంటారు. కేసీఆర్‌ను నమ్మవచ్చు. కేసీఆర్ అధికారంలోఉంటే హాయిగా నిద్రపోవచ్చు. ఏ సమస్యలూ ఉండవు. ఒకేరోజు అన్ని సమస్యలు పరిష్కారం కావు. ఆసరా పింఛన్లు, రైతుబంధు, కల్యాణలక్ష్మి మొదలైన పథకాలు అర్హులైన వారందరికీ అందుతున్నాయి. డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పటికే లక్షల మందికి వచ్చాయి. ఇంకా వస్తాయి. ఇవన్నీ ఒక్క రోజులోనే సాధ్యం కావని ప్రజలకు తెలుసు. కేంద్రం నిధులు ఇవ్వకున్నా, కేసీఆర్ పొదుపుగా అందరికీ సమకూర్చగలుగుతారు.

> కొంచెం ముందువెనుకా కేసీఆర్ అందరికీ అన్నీ సమకూరుస్తున్నారు. ప్రజల సంక్షేమం కోసం పొదుపుగా, తెలివిగా ప్రజాధనాన్ని ఉపయోగించే కేసీఆర్ వంటి నాయకుడు దేశంలో మరొకరు లేరు.

రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది దేశాన్ని వృద్ధి చేయడానికి నడుం బిగించిన మహానాయకుడు కేసీఆర్. అటువంటి నాయకుడిని తెలంగాణ సమాజం వదులుకోదు. కేసీఆర్‌కే ఓటు వేయాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయానికి వచ్చారు. వారి దృష్టిలో కేసీఆర్ తప్ప మరో నాయకుడు లేడు. కేసీఆర్ తాను సాధించిన ప్రగతిని చూపించి ప్రజల మధ్యకు యాత్ర చేస్తున్నారు. ఇటువంటి నాయకుడు మరొకరు లేరు, ఉండరు. 2014లో పోలింగ్ ముగిసిన మరుసటి రోజు నుంచే, ఇంకా ఫలితాలు వెలువడకముందే, కేసీఆర్ మేధావులను పిలిచి పలు రంగాలలో అభివృద్ధి పథకాల గురించి చర్చలు మొదలుపెట్టారు. ఈసారి కూడా ప్రచారం ముగిసేవరకు కేసీఆర్ ఎన్నికల మీద దృష్టిపెడతారు. మరుసటిరోజు నుంచి ప్రజల సంక్షేమం కోసం ఆయన మళ్లీ తపస్సు ప్రారంభిస్తారు. తెలంగాణను, దేశాన్ని ఏ విధంగా తీర్చిదిద్దాలనేది ఆయన తపన. ఈ విషయం ప్రజలకూ తెలుసు. అందుకే, కేసీఆర్ దిగ్విజయ యాత్ర కోసం ఎదురుచూస్తున్నారు.

(వ్యాసకర్త: డైరెక్టర్, టీ-కేసీఆర్ సెంటర్)

ద్రోహి కాంగ్రెస్.. బీసీల దోస్తు బీఆర్ఎస్

> కాంగ్రెస్ పార్టీ కథ కంచికి చేరుతున్నది. పెత్తందారుల పడగనీడలో బీసీలకు మనుగడ లేదని మరోసారి రుజువైంది. నిర్లక్ష్యానికి గురయ్యానంటూ నిర్వేదంతో ఏకంగా మాజీ పీసీసీ అధ్యక్షుడే రాజీనామా చేయడం ఇందుకు నిదర్శనం. నడమంత్రపు నాయకత్వం నమ్ముకున్నోళ్లను నట్టేట ముంచుతున్నదని పొన్నాల లక్ష్మయ్య తన రాజీనామా లేఖలో పేర్కొనడం గమనార్హం. అధికార బీఆర్ఎస్ పార్టీలో సబ్బండ వర్ణాలకు తగిన గౌరవాదరాలు లభిస్తున్నాయంటూ, అందుకు భిన్నంగా కాంగ్రెస్‌లో బీసీ నాయకులను మూలకు పెట్టే దురాచారం నిక్షేపంగా సాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవచేసినవాళ్లను పక్కనబెట్టి ఎమ్మెల్యే టిక్కెట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటూ పార్టీని బజారుకీడుస్తున్నారని రాజీనామా లేఖలో తన మనోగతాన్ని ఇలా పంచుకున్నారు.

శ్రీ మల్లికార్జున ఖర్గే
ఏఐసీసీ అధ్యక్షులు గారికి నమస్కారం.

అత్యంత బాధాతప్త హృదయంతో మీకు ఈ లేఖ రాస్తున్నాను. అమెరికాలో అత్యంత ప్రతిష్ఠాత్మక సంస్థలో కీలకమైన ఇంజినీర్‌గా పనిచేస్తూ అప్పటి జాతీయ నాయకులు పీవీ నరసింహారావు పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన నేను ఆ పార్టీ క్రియాశీల కార్యకర్తగా చేరాను. సుమారు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల కార్యకర్త నుంచి తెలంగాణ రాష్ట్ర తొలి పీసీసీ అధ్యక్షుల వరకు అనేకమైన కీలక పదవులను నిర్వహించాను.

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, సుమారు పన్నెండేండ్ల పాటు మంత్రిగా పనిచేయడం నేను మరువలేని జ్ఞాపకాలు. కానీ, ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు నన్ను తీవ్రంగా కలచివేస్తున్నాయి. 2015లో నన్ను పీసీసీ అధ్యక్ష పదవి నుంచి అకారణంగా తొలగించిన తర్వాత ఇప్పటివరకు దాదాపు తొమ్మిదేండ్లు ఎలాంటి పదవీ ఇవ్వకున్నా అనేక మాధ్యమాల ద్వారా నా గళం విప్పాను. 2014లో దేశవ్యాప్తంగా పార్టీ ఓటమిపాలైంది. అయినా తెలంగాణ ఓటమికి నేను కారణమని నన్ను బలిచేశారు. అదే 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చెందకున్నా నాటి నాయకత్వంపై చర్యలు తీస్కోకపోగా అదనంగా పదవులు కట్టబెట్టారు. నేను పార్టీ సిద్ధాంతాల ప్రచారం, బడుగు, బలహీనవర్గాల అంశాలను ఎత్తిచూపడం, పార్టీ బలోపేతానికి నా వంతుగా అహర్నిశలు కృషిచేస్తూనే ఉన్నాను. ఎంతమంది ఎన్ని రకాలుగా నాపై మాట్లాడినా నేను పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేశాను.

గత రెండేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతానికి పూర్తి భిన్నంగా, వ్యక్తి స్వామ్యం రాజ్యమేలుతున్నది. కాంగ్రెస్ పార్టీ భూమి పుత్రులుగా ఉన్న మాలాంటివారిని అవమానపరుస్తూ కొత్తగా వచ్చినవారికి పెద్దపీట వేస్తూ, అసలు సిసలైన సగటు కాంగ్రెస్ వాది నేడు పార్టీలో పరాయివాడిగా మారిపోయి, ఉనికి కోల్పోయే పరిస్థితి దాపురించింది. నేను గత రెండేండ్లుగా పార్టీలో జరుగుతున్న పరిణామాల మీద పీసీసీ అధ్యక్షుడితో మాట్లాడటానికి అనేక పర్యాయాలు అపాయింట్‌మెంట్ కోరాను. అయితే పీసీసీ అధ్యక్షుడు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోగా, బయట ఎక్కడైనా కలిస్తే కనీసం నమస్కారం పెడితే, చూసి కూడా చూడనట్టు వ్యవహరించి మాట్లాడకుండా అవమానించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఫోన్‌లో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే కనీసం ఒక్కసారి కూడా బదులు ఇచ్చిన సందర్భం లేదు. ప్రధానంగా నా వ్యక్తిగత అంశాలు పక్కనపెడితే కాంగ్రెస్ మూలసిద్ధాంతమైన సామాజిక న్యాయం ఇప్పుడు పాతరేయబడ్డది. సమాజంలో యాభై శాతం పైగా ఉన్న బీసీల పట్ల ఇక్కడ అత్యంత అవమానకరంగా వ్యవహరిస్తున్నారు. జనాభా ప్రకారం సీట్లు కావాలనడిగితే కనీసం చర్చించిన సందర్భాల్లేవు. బీసీలకు సీట్లను ఎగ్గొట్టడానికి దొంగ సర్వేలు చేస్తూ సీట్లను ఎగ్గొట్టి మీరు ఓడిపోయే అభ్యర్థులు అన్నట్టు చిత్రీకరిస్తున్నారు. పార్టీలో లేని వ్యక్తులు గెలుస్తారంటూ వారికి టికెట్స్ కేటాయిస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారు.

అభ్యర్థుల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. నాలాంటి ఒక సీనియర్ నాయకుడు పార్టీ అంశాలు చర్చించాలంటే నెలల తరబడి అపాయింట్‌మెంట్ కోసం వేచిచూడటం ఒక దురదృష్టకర పరిణామం. నేను ఢిల్లీకి వచ్చి పది రోజులు తిరిగినా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలుద్దామంటే కనీసం ఒక్క నిమిషం సమయం ఇవ్వలేదు. బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీట్లు కేటాయించాలని కోరేందుకు ఢిల్లీకి బీసీ టీమ్ నాయకులు 50 మంది వెళ్తే ఏఐసీసీ నాయకులు కలవడానికి కూడా సమయం ఇవ్వకపోవడం చాలా అవమానకరం. తెలంగాణ అంటే ఆత్మగౌరవానికి ప్రతీక.

ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి అగ్రనాయకుల చుట్టూ బీసీలు తిరిగితే పార్టీ పరువు పోతుంది. 2001లో తెలంగాణ కోసం 44 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సంతకాలు చేసి పంపినవారిలో మొదటి సంతకం పెట్టిన వాణ్ణి నేను. తెలంగాణ కోసం నేను మొదటి నుంచి నా వంతు చిత్తశుద్ధితో పనిచేశాను. రాష్ట్రంలో పన్నెండేండ్లు మంత్రిగా అనేక శాఖలను నిర్వహించి, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేశాను. పార్టీలో అనేక పదవులను అత్యంత నిబద్ధతతో, క్రియాశీలకంగా, పార్టీ కోసం అంకితభావంతో 40 ఏండ్లుగా పనిచేసిన నాకే ఇంత అవమానం జరిగితే పార్టీలో సగటు బీసీ నేత పరిస్థితి ఊహిస్తేనే భయమవుతున్నది. ఎవరో డబ్బులిచ్చారని బీసీ నాయకులు పనికిరారు, వాళ్లు ఓడిపోయే వాళ్లంటూ టికెట్లు ఇవ్వకుండా పక్కన పెడుతున్నారు. డబ్బులు, భూములు, విల్లాలు, బంగారం ఇచ్చే కొత్తవారికి టికెట్లు ఇస్తూ పార్టీని ఒక వ్యాపార సంస్థగా మార్చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్తూ పార్టీని అమ్మకానికి పెట్టారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని వ్యక్తులకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే వాళ్లు బజారులో గొడ్లను అమ్మినట్టు పార్టీ టికెట్లను అమ్ముకుంటున్నారు.

పార్టీలో జరుగుతున్న ఈ వ్యాపార రాజకీయాలతో తెలంగాణ సమాజంలో పార్టీ పరువు మట్టిలో కలిసిపోయింది. ఒకవైపు అధికార బీఆర్ఎస్‌లో చిన్న చిన్న బీసీ కులాలను కూడా గుర్తించి వారికి ఎంపీ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ పదవులు, పార్టీ పదవులు ఇస్తుంటే.. కాంగ్రెస్ పార్టీలో పీసీసీ అధ్యక్ష పదవులు నిర్వహించినవారికే అగ్ర నాయకుల అపాయింట్‌మెంట్ దొరకకపోవడం విడ్డూరం. దీంతో తెలంగాణ సమాజంలో కాంగ్రెస్ నాయకులంటేనే చిన్నచూపు అయింది. పార్టీలో గొప్ప గొప్ప సిద్ధాంతాలు రాసుకుంటాం. ఉదయపూర్ డిక్లరేషన్, రాయపూర్ ప్రకటనలు.. ఇలా ఎన్నో నిబంధనలు పెట్టారు. సీనియర్లను గౌరవిస్తామన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకుంటామన్నారు. కొత్తగా వచ్చినవారు ఐదేండ్లు పార్టీలో పనిచేస్తేనే పదవులన్నారు. ఒకే కుటుంబంలో ఒక్కరికే టికెట్ అన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్ చేసిన వారికి, పార్టీ కోసం పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. కానీ, నేడు పార్టీలో జాయిన్ కాక ముందే టికెట్లను అమ్ముకుంటున్నారు. ఎవరో వ్యూహకర్త చెప్పిందే ఫైనల్ అంటూ, సర్వేల్లో మీ పేరు లేదంటూ ఒక అనామకుడు చెప్పింది వింటూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారు.

> ఇలాంటి దారుణమైన పరిస్థితిలో, పార్టీలో అవమానాలను భరిస్తూ మనుగడ సాగించలేమన్న ఆవేదనతో నేను పార్టీతో నాకున్న అనుబంధాన్ని తెంచుకోవాలనుకుంటున్నాను. ఇంతకాలం పార్టీలో నాకు పదవులు ఇచ్చి ఆదరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మీ....

పొన్నాల లక్ష్మయ్య
మాజీ పీసీసీ అధ్యక్షులు

ఎటమట

ఒకటి కొంటే...రెండు ఫ్రీ...

అగ్గువ... అగ్గువ... బై వన్ గెట్ టూ ఫ్రీ. ఇదేదో దసరా షాపింగ్ ఆఫర్ అనుకుంటే నోటా బటన్ నొక్కినట్టే. తెలంగాణ ఎన్నికల్లో ఆంధ్రా పార్టీల టికెట్ల కోసం పెట్టిన బంఫర్ ఆఫర్ ఇది. ఒక్క టికెట్‌కు అప్లై చేస్తే ఆఫర్ కింద రెండు టికెట్లు ఫ్రీ. ఉదాహరణకు షర్మిల టికెట్‌కు దరఖాస్తు చేస్తే తల్లి విజయమ్మకు, భర్త బ్రదర్ అనిల్‌కు ఫ్రీగా టిక్కెట్లు. పైగా దరఖాస్తు ఫీజు కూడా లేదని రాజన్న రాజ్యం పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించగా, ప్రజాశాంతి పార్టీ కూడా సేమ్ టు సేమ్ ఆఫర్ ఇచ్చింది. అయితే షర్మిల కంటే తనకే రేటింగ్ ఎక్కువ కాబట్టి దరఖాస్తు ఫీజుగా రూ.10 వేలు పెట్టిన్నట్టు కేఏ పాల్ అంటున్నారు. పాలాలు రాసిచ్చి... కోట్లు కుమ్మరించి టికెట్లు కొనే కంటే మా టికెట్లు తీసుకోవచ్చు కదా? అని పాల్ నిష్ఠూరంగా మాట్లాడుతున్నారు. ఒక్క దరఖాస్తు ఫీజు విషయంలోనే వారికి (వైఎస్ఆర్‌టీపీ) తమకు తేడా ఉందన్నారు. సిస్టర్ షర్మిల పార్టీ డ్రైవర్లకు, సెక్యూరిటీ గార్డులకు కూడా పప్పుబెల్లాల్లా టికెట్లు పంచి ప